











# వేసవిని ఎంజాయ్ చేద్దాం



వేసవి వచ్చిందంటే చాలు. ఊరూవాడా సందడిగా ఉంటోంది. చిన్నారులు పాఠశాలలకు సెలవులు ఎప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఇక స్కూల్ ఉండదు.. హోమ్ వర్క్ ఉండవు.. పరీక్షలు ఉండవు.. ఇక ఆటలూ.. పాటలూ.. కథలూ కబుర్లూ కోసం బుల్లి మనస్సులు తహతహలాడుతుంటాయి. అందుకు అనుగుణంగా తల్లిదండ్రులు వారి సలహాలు ఇస్తే సెలవులు వారి జీవితంలో మధుర అనుభూతిని మిగులుస్తాయి.

చిన్నారులు ఖాళీ సమయంలో వినోదం కోసం ఎదురు చూస్తుంటారు. అందులో పార్కులదే ప్రధాన భూమిక. పట్టణంలో పార్కులు మున్సిపల్ పరిధిలో అభివృద్ధి చేశారు. పట్టణంలోని చినరావూరు పార్కు చిన్నారులకు అందుబాటులో ఉంది. అక్కడ ఆడుకునేందుకు అవసరమైన వసతులు కల్పించారు. కవిరాజా పార్కుల అందుబాటులో ఉంది. వీటిలో ఆహ్లాదంతో పాటు అక్కడ చిన్నారులకు ఆటలాడుకునేందుకు తగిన సామగ్రి ఉంది.

**గ్రంథాలయాలను పరిచయం చేద్దాం...**

వేసవిలో చిన్నారులకు సమయం కూడా చాలా విలువైనది. సమయాన్ని వృథా చేయకుండా జీవితంలోనూ, భవిష్యత్ పరంగా ఉపయోగపడే విధంగా ప్రణాళిక అమలు చేయాలి. ప్రధానంగా చిన్నారులను పఠనంపై ఆసక్తి పెం పొందించాలి. కథలు చదివించాలి. గ్రంథాలయాలు అందుబాటులోనే ఉన్నాయి. గ్రంథాలయాలను పరిచయం చేయవచ్చు. అందులో చిన్నారులే అవసరమైన పుస్తకాలను ఎంపిక చేసుకునే విధంగా అవగాహన కల్పించండి. నీతి కథలు చదివే విధంగా ప్రోత్సహించటం వలన భాషతో పాటు ఉచ్ఛరణ కూడా సరిచేసే అవకాశం ఉంటోంది.

**ఆటలను పరిచయం చేద్దాం...**

ప్రస్తుతం పాఠశాలల్లో సరియైన ఆటస్థలాలు లేకపోవడంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు. దీనికి తోడు చదువు చెప్పేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో శారీ రక వ్యాయామం తగిపోతోంది. ఈ నేపథ్యంలో వేసవిలో కొంత సమయాన్ని అందుకు కోసం కేటాయిస్తే చిన్నా రులకు మానసిక, శారీరక వికాసానికి ఉ పయోగపడు తోంది. గతంలో పల్లెల నుంచి పట్టణాల వరకు సంప్ర దాయ ఆటలతో సందడిగా ఉండేంది. అందులో ప్రధా నం కబాడీ, ఖోఖో, వాలీబాల్ ప్రధాన భూమిక అయితే ప్రస్తుతం ఆ స్థానాన్ని క్రికెట్ భర్తీ చేసింది. అదే విధంగా క్రీడా సంఘాలు వేసవిలో కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తు న్నాయి. వాటిని వినియోగించుకోవచ్చు.

**పర్యటన స్థలాలను చూపిద్దాం...**

చిన్నారులకు చారిత్రక స్థలాలపై అవగాహన కల్పిం చడంతో వినోదం కల్పించేందుకు పర్యటక స్థలాలను ఎంపిక చేసుకోవాలి. మన ప్రాంతంలో అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని చూపిస్తే మంచిది. తెనాలి పరిసర ప్రాంతంలో అమరావతి రాజధానిని చిన్నారులకు పరిచయం చేయవచ్చు. అదే విధంగా విజయవాడ సమీపంలో కొండపల్లి ఖిల్లా చూదదగిన ప్రాంతాల్లో ఒకటి. పవిత్ర సంగమం కూడా పర్యటక స్థలంగా ఉంది. ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాజధాని అమరావతి అయినా తరువాత గన్నవరంలోని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. చూ పిస్తే చిన్నారులకు అదో అనుభూతి మిగులుతోంది. ఇక ఉండవల్లి గుహాలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.





Edited, Printed and Owned by L.Venkateswara Rao, LIC Office Road, D.No. 22-6-47, Kothapet, Tenali. Ph : 226125, Printed at Gayatri Printers, Main Road, Tenali

